ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 68 | ఆదివారం 7 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715


## కలిసి నడుద్దాం

# కలిసి ఎదుగుదాం




- పుతిన్ పర్యటనతో భారత్ - రష్యా మధ్య కీలక ఒప్పందాలు..
- రష్యన్‌లకు ఉచిత ఈ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు వీసాలకు అనుమతి ఇస్తామన్న మోడీ..
- భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల పర్యటనపై పరస్పర సహకారం..
- భారత్ - రష్యాల స్నేహం నిరంతరం ధృవతారలా వెలుగుతూనే వుండాలి..
- ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత ముగింపు పలకాలి..
- కీలక మలుపు తిప్పిన పుతిన్ భారత్‌కు రాక..
- ముగిసిన పుతిన్ భారత్ పర్యటన...

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 6 :**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్- రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ - రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోంబ్లాక్ టీ, బెంగాల్ ముర్షిదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో (మిగతా 2లో)

# దేవుడి భయం లేదు



- శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు
- పరకామణి దొంగతనం చిన్నదా..
- దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు..
- శాంతిభద్రతలపై రాజీపడేది లేదు...
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు..

**అమరావతి. డిసెంబర్ 6 :**

శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. (మిగతా 2లో)

## వెనిజులా లక్ష్యంగా

# అమెరికా దాడులు

## మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం



**వాషింగ్టన్, డిసెంబర్ 6 :**

వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ (మిగతా 2లో)

# విద్యావ్యవస్థ నాశనం

- యువతను దోచుకుంటున్నారు..
- నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం..
- ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు..
- అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే..



**తిరుపతి, డిసెంబర్ 6 :**

తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది.ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను (మిగతా 2లో)

## ఆంధ్రప్రదేశ్‌లోని

# పట్టణాలకు నిధులు

### జీవో జారీ చేసిన ఏపి ప్రభుత్వం

### రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల




**అమరావతి. డిసెంబర్ 6 :**

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" (మిగతా 2లో)

## ప్రధాని మోడీ.. సిఎం చంద్రబాబులది

# రాజకీయ స్నేహమే..!

- తెలంగాణ వారిపై పవన్ వ్యాఖ్యలు సరికాదు...
- సిఎం తన వ్యాపారాలను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకురావాలి..
- మోడీ, చంద్రబాబుల మనసు ఎప్పుడూ కలవదు..
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ కామెంట్స్..



**రాజమండ్రి. డిసెంబర్ 6 :**

ఏపీలో రాజకీయ ప్రత్యర్థులపై పదునైన వ్యాఖ్యలు చేసే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. ఈసారి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును టార్గెట్ చేస్తూ ఉండవల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా పవన్ కళ్యాణ్ తెలంగాణ నేతలపై చేసిన విమర్శలతో పాటు అమరావతి రాజధాని విషయంలో చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరినీ ప్రశ్నించారు.తెలంగాణపై డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. డిప్యూటీ సీఎం స్థానంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి అవుతాడని తాను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. తద్వారా పవన్ వ్యాఖ్యలు ఆయనకూ మంచిది కాదని ఉండవల్లి తేల్చేశారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు తెస్తున్న సీఎం చంద్రబాబు (మిగతా 2లో)

# రోడ్డు ప్రమాదం

## ఐదుగురు ఏపి భక్తుల మృతి



**అమరావతి, డిసెంబర్ 6 :**

తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం (మిగతా 2లో)

## విపరీతంగా పెరిగిన

# విమాన టికెట్ల ధరలు

- ఇండిగో విమానాలు రద్దు కావడంతో ఇతర సంస్థలు సొమ్ము చేసుకుంటున్న వైనం..
- ప్రయాణీకుల నుంచి భారీ దోపిడీ...
- సాధారణ ధరలకంటే 3నుంచి 10 రెట్లు అధికం...



**న్యూ ఢిల్లీ. డిసెంబర్ 6 :**

దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే దిల్లీ - (మిగతా 2లో)

## ఆఫ్రికాలోని మాలిలో తెలుగు

# యువకుడి కిడ్నాప్

- బోర్ వెల్ కంపెనీలో పనికోసం వెళ్లిన ప్రవీణ్..
- గతనెల 22న చివరి సారిగా ఇంటికి ఫోన్..
- తమ బిడ్డని కాపాడాలని ప్రవీణ్ తల్లిదండ్రుల ఆవేదన...



**హైదరాబాద్, డిసెంబర్ 6 :**

ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటు న్నారు. ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున (మిగతా 2లో)

# ట్రంప్‌కు శాంతి పురస్కారం



**వాషింగ్టన్, డిసెంబర్ 6 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎట్టకేలకు శాంతి పురస్కారం లభించింది. శుక్రవారం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఫిఫా ప్రపంచకప్ 2026 డ్రా కార్యక్రమంలో ట్రంప్‌కు ఫీఫా తొలి శాంతి బహుమతి లభించింది. ఈ టోర్నీలో తొలిసారి 48 జట్లు పోటీపడుతుండగా.. నాలుగేసి చొప్పున 12 గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నీ డ్రా తీయడానికి ముందు ఫీఫా అధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినో ఈ శాంతి బహుమతిని ట్రంప్‌కు ప్రదానం 2లో

# కలసి ఎదుగుదాం



(మొదటి పేజి (తరువాయి)

కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య దైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో ఢిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్-రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్-రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్-రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# విమాన టికెట్ల ధరలు

(మొదటి పేజి (తరువాయి)

మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా ఢిల్లీ - ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి ఢిల్లీ-హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన ఢిల్లీ-చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, ఢిల్లీ-హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

# తిరుపతి మీదుగా వందేభారత్

## విజయవాడ నుంచి తిరుపతి మీదుగా బెంగుళూరుకు వందేభారత్ రైలు నడపాలని నిర్ణయం



**విజయవాడ, డిసెంబర్ 6 :**

తిరుమల వెళ్లే భక్తులకు రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. తిరుపతికి కొత్తగా వందేభారత్ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ఒక వందేభారత్ రైలు కొనసాగుతోంది. ప్రయాణీకుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు విజయవాడ నుంచి బెంగళూరు కు ఖరారు చేసిన వందేభారత్ తిరుపతి మీదుగా నడపాలని నిర్ణయించారు. దీని ద్వారా ఇక అయిదు గంటల్లోనే తిరుపతికి చేరుకునే వెసులుబాటు కలగనుంది. ఈ రైలు ప్రారంభ ముహూర్తం అధికారులు ఖరారు చేసారు.విజయవాడ - బెంగళూరు వయా తిరుపతి వందేభారత్ కు గతంలోనే ఆమోదం లభించింది. కానీ, ఇప్పటి వరకు పట్టాలెక్కలేదు. తాజాగా రైల్వే అధికారులు ఈ రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నెల 27 లేదా 30వ తేదీ నుంచి ఈ రైలు ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ రైలుకు ఇప్పటి కే నెంబర్ .. షెడ్యూల్ ఖరారు చేసారు. ఈ వందే భారత్ రైలు (20711) కేవలం కేవలం అయిదు గంటల్లోనే విజయవాడ నుంచి తిరుపతికి చేరుకోనుంది. విజయవాడ - బెంగళూరు మధ్య నడిచే వందే భారత్ రైలు ప్రతిపాదనలు గత మే నెలలోనే సిద్ధం కాగా, ఈ నెలాఖరులో ప్రారంభం కానుంది. విజయవాడ నుంచి బెంగళూరుకు కేవలం తొమ్మిది గంటల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 8 బోగీలు, 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ కలిగిన బెంగళూరు ట్రెయిన్ తిరుపతి వెళ్లే భక్తులకూ ఉపయోగపడనుంది.కాగా, విజయవాడ - బెంగళూరు ఈ వందే భారత్ ట్రైన్ మంగళవారం మినహా మిగతా అన్ని రోజుల్లో అందుబాటులో ఉంటుంది. విజయవాడలో తెల్లవారుజామున 5.15 గంటలకు బయలు దేరి తెనాలి, ఒంగోలు నెల్లూరు మీదుగా ఉదయం 9.45గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అదే విధంగా చిత్తూరు, కాట్పాడి జంక్షన్, కృష్ణరాజపురం మీదుగా బెంగళూరు (%ూవీఎ%)కి మధ్యాహ్నం 2.15గంటలకు చేరుతుంది. అంటే తిరుపతి వెళ్లే యాత్రికులు కేవలం నాలుగున్నర గంటల్లోనే విజయవాడ నుంచి చేరుకోవచ్చు. అదే విధంగా తిరుగు ప్రయాణంలో ఈ ట్రైన్ (20712) బెంగళూరులో మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి కృష్ణరాజపురం, కాట్పాడి, జంక్షన్, చిత్తూరు మీదుగా సాయంత్రం 6.55గంటలకు తిరుపతి చేరుకుంటుంది. నెల్లూరు, ఒంగోలు, తెనాలి మీదుగా రాత్రి 11.45గంటలకు విజయవాడ చేరుకుంటుంది. ఈ రైలు అందుబాటులోకి వస్తే తిరుపతికి వెళ్లే ప్రయాణీకులతో పాటుగా బెంగళూరు వెళ్లే వారికి ప్రయోజనం కలగనుంది.

# దేవుడి భయం లేదు

(మొదటి పేజి (తరువాయి)

ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# ట్రంప్‌కు శాంతి బహుమతి



(మొదటి పేజి (తరువాయి)

చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు డొనాల్డ్ ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తోన్నట్లు జియాని తెలిపారు. నెలక్రితమే ఫీఫా ఈ శాంతి బహుమతిని
ఆవిష్కరించింది. శాంతి స్థాపన కోసం అసాధారణమైన, విశిష్టమైన చర్యలు తీసుకున్న వ్యక్తులు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసిన వారిని ఈ శాంతి పురస్కారంతో సత్కరిస్తామని అప్పట్లో ఫీఫా ప్రకటించింది. ఫీఫా వరల్డ్ కప్ డ్రా కార్యక్రమం సందర్భంగా దీన్ని వారికి ప్రదానం చేస్తామని అప్పట్లో వెల్లడించింది. ఇందులో భాగంగానే ట్రంప్‌కు తొలి ఫీఫా శాంతి అవార్డ్‌ను ప్రదానం చేసింది. ఈ అవార్డ్ స్వీకరించిన అనంతరం ట్రంప్ మాట్లాడారు. తన జీవితంలోనే ఈ అవార్డ్ అత్యుత్తమమైనదని తెలిపారు. 'నా జీవితంలోనే నాకు దక్కిన అత్యుత్తమమైన గౌరవం ఇది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడాను. ఆ పనికి గుర్తింపుగా ఈ అవార్డ్ దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది మేలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలను ఆపాను. నా జోక్యంతో ఎన్నో యుద్ధాలు ఆగిపోయాయి. కొన్ని యుద్ధాలను ప్రారంభించకముందే ఆపేసాను. సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతాయని భావించిన యుద్ధాలను కూడా ఆగిపోయేలా చేసాను.నేను అధికారంలోకి రాక ముందు అమెరికాలో పరిస్థితులు బాలేవు. ఇప్పుడు ప్రపంచంలో హాటెస్ట్ దేశంగా అమెరికా మారింది. నాకు బహుమతులు అవసరం లేదు. ప్రజల ప్రాణాలే నా తొలి ప్రాధాన్యత.'అని ట్రంప్ చెప్పుకొచ్చాడు. నొబెల్ శాంతి బహుమతిని ఆశించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. అయితే ట్రంప్‌ను సంతోషపరిచేందుకు ఫిఫా శాంతి అవార్డ్‌ను ప్రవేశపెట్టిందనే అభిప్రాయం వ్యక్తమైంది.

# పెనుకొండ బాబయ్యకు చాదర్

## జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను సత్కరించిన హజరత్ బాబాఫక్రుద్దీన్ వంశీయులు



**పుట్టపర్తి, డిసెంబర్ 4 :**

పెనుగొండ బాబాయ్య స్వామి ఉరుసు మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పెనుగొండ బాబయ్య స్వామికి చాదర్ సమర్పించారు. తొలుత జిల్లా ఎస్పీకి బాబాయ్య స్వామి దర్గా వంశ పారంపర్య ముతవల్లి తాజ్ బాబా పకీర్లతో డప్పులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ గలఫ్ పూల చాదర్ శిరస్సుపై మోస్తూ తీసుకెళ్లి దర్గాలోని స్వామివారి సమర్పించారు. అనంతరం స్వామివారి వద్ద జిల్లా ఎస్పీ ముజావర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెనుగొండ బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాలు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని బాబాయ్య స్వామి వంశస్థులు, దర్గా పీఠాధిపతులు తాజ్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప సిఐ రాఘవన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థ నాశనం

(మొదటి పేజి (తరువాయి)

దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

# పట్టణాలకు నిధులు

(మొదటి పేజి (తరువాయి)

"అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# అమెరికా దాడులు

(మొదటి పేజి (తరువాయి)

ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదం

(మొదటి పేజి (తరువాయి)

అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# రాజకీయ స్నేహమే..!

(మొదటి పేజి (తరువాయి)

తన వ్యాపారాలను హైదరాబాద్ నుంచి ఏపీకి ఎందుకు తీసుకురావడం లేదని ఉండవల్లి ప్రశ్నించారు.చంద్రబాబు హెరిటేజ్ సంస్థ కార్యాలయంతో పాటు జగన్ భారతి సిమెంట్స్‌ను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకురావాలని ఉండవల్లి అరుణ్ కుమార్ సూచించారు. మరోవైపు ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబులది రాజకీయ స్నేహం మాత్రమేనని, వారి మనస్సులు మాత్రం ఎప్పుడూ కలవవని ఉండవల్లి తెలిపారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.పాంచజన్యం పుస్తకం చదివిన తర్వాత ఆర్ఎస్ఎస్‌లో నుంచి తాను బయటకు వచ్చానని ఉండవల్లి గుర్తుచేసారు. హిందూమతంపై 1964లో ఓ తీర్పు ఇచ్చారని, హిందుత్వం అనేది మతం కాదని, సనాతన ధర్మమని తెలిపారు. బీజేపీ నేతలు రాజకీయం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. నార్త్ తరహాలో ఏపీలో బీజేపీ ఎప్పుడూ బలపడదని తేల్చేశారు. భారత్‌లో అమాయకుల జోలికి వచ్చే పాకిస్థాన్ టెర్రరిస్టులను కాల్చి పడేయాలన్నారు.

# ఆఫ్రికాలో యువకుడి కిడ్నాప్

(మొదటి పేజి (తరువాయి)



ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. అయితే గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళుండగా.. జేఎన్ఐఎం అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశీ గడ్డపై ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న తమ బిడ్డను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. మాలిలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ప్రవీణ్ త్వరగా క్షేమంగా తిరిగి వస్తాడనే ఆశతో బండసోమారం గ్రామం మొత్తం ఎదురుచూస్తోంది.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు దేవరాజ్

# పెద్దవడుగూరులో అంబేద్కర్ 69వ వర్దంతి

ఎమ్మార్పీఎస్ నాయకులు..

**యాడికి, డిసెంబర్ 6 :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు సూచనలతో జిల్లా అధ్యక్షులు సహకారంతో పెద్దవడుగూరు మండల కేంద్రంలో శనివారం ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్, మాతాకు ఆదినారాయణ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూపతి , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గూడూరు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

# నరసింహ స్వామి సన్నిధిలో అన్నదానం

**ఆత్మకూరు, డిసెంబర్ 6:**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, ఆత్మకూరు మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ ఆదేశాల మేరకు దాతల సహకారంతో వై కొత్తపల్లి శ్రీ మలహెూబిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దగ్గర ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహింస్తున్నామని నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజా రమేష్ తెలిపారు. శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామం శ్రీ మాధవ ఫుడ్ క్యాటరేర్స్ ప్రొప్రైటర్ జి బ్రహ్మయ్య, వీరి తమ్ముడు సిద్దయ్య, వీరి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడింది . ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ శ్రీ రామ్ రెడ్డి, డీలర్ ఓబులప్ప, వై.కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవదాస్ అర్చకుడు పరంధామయ్యకి ధన్యవాదాలు తెలియజేశారు.



ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించిన దృశ్యం

# ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**ఆత్మకూరు, డిసెంబర్ 6:**

ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి లక్ష్మీ నరసింహ అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ రచనకు అంబేద్కర్ చేసిన కృషిని ఆయన వివరించారు. అంబేద్కర్ కారణంగా భారతీయ సమాజం సమైక్యంగా ఉండగలిగిందని, ప్రపంచ స్థాయి మేధావులలో అంబేద్కర్ ఒకరని కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్వామి వివేకానంద , అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత దేశ సమైక్యతకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సామాజిక సమరసత వేదిక జిల్లా సంయోజక్ రేనాటి నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో భార్యాభర్తల అరెస్టు

**గుత్తి, డిసెంబర్ 6:**

గుత్తి ఏరియాలో సంచలనగా మారిన విజయలక్ష్మి హత్య కేసులో నిందితులైన భార్యాభర్తలను శనివారం గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన విజయలక్ష్మి ఇంటిలో అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ రాము అతని భార్యఆలీసమ్మ అద్దెకు ఉంటున్నారు. విజయలక్ష్మితో మంచి స్నేహ సంబంధాలను ఏర్పాటు చేసుకొని ఆమె వద్ద పదివేల రూపాయలు రాము దంపతులు అప్పుగా తీసుకున్నారు. గత కొంతకాలంగా తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లించకపోవడంతో పాటు ఇంటి అద్దె సకాలంలో చెల్లించలేదు. దీంతో విజయలక్ష్మిపై కోపం పెంచుకున్న రాము దంపతులు ఆమెను అంతమొందించాలని పథకం రూపొందించుకున్నారు. అందులో భాగంగానే గత నెల 26వ తారీఖున పొలం పనుల్లో ఉన్న విజయలక్ష్మి వద్దకు చేరుకున్న రాము ఆయన భార్య ఆలీసమ్మ ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం ఆమె గొంతు నులిమి హత్య చేశారు. అనంతం విజయలక్ష్మి శవాన్ని తాను నడుపుతున్న ఆటోలో గుంతకల్లు మండలం వైటి చెరువు వద్దకు తీసుకువెళ్లి ఆమె మృతదేహాన్ని చెరువులో పడవేశారు. అనంతరం ఆమె మెడలోని 22 గ్రాముల బంగారు చైను జత కమ్మలు ఆమె సెల్ఫోన్ అపహరించి ఇంట్లో భద్రపరుచుకున్నారు. సంఘటనపై గుత్తి పోలీసులు విజయలక్ష్మి కుమారుడు రామచంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులు రాము ఆలీసమ్మలు శుక్రవారం అనుమాన స్పదంగా సంచరిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించారు. దీంతో విజయలక్ష్మి తామే హత్య చేశామని రాము ఆయన భార్య ఆలీసమ్మ పోలీసుల ముందు అంగీకరించారు. విజయలక్ష్మి నుండి అపహరించిన బంగారు చైన్లు పట్టణంలోని కోసమట్టం ఫైనాన్స్ కంపెనీలో ఎట్టి సోము తీసుకొని చిన్నచిన్న అప్పులు చెల్లించినట్లు వారు తెలిపారు అన్నారు. ఆలీసమ్మ గతంలో గుత్తి ఆర్ఎస్‌కు చెందిన పసుపులేటి వరలక్ష్మి ఇంటిలోనూ బంగారు నగలు అపహరించి ఆ బంగారాన్ని పట్టణంలోని కొసమట్టం ఫైనాన్స్ కంపెనీలో కుదువ పెట్టి సొమ్ము తీసుకున్నారు. తమ దర్యాప్తులో రాము దంపతులు గతంలో తాము చేసిన బంగారు చోరీని సైతం అంగీకరించినట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. అరెస్ట్ చేసినవారిని కోర్టుకు హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు. ఆటోను సీజ్ చేయడంతో పాటు వారు నిందితుల నుండి గత బంగారు కమ్మలు మృతురాలి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు



నిందితులను విలేకరుల ముందు హాజరు పరిచిన పోలీసులు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న ఆటో

# వైయస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## మాజీ సీఎంకి ఇంత అవమానమా.. వైకాపా నేతల నిరసన..

**కనేకల్, డిసెంబర్ 6:**

ప్రజా నాయకుడు జనహృదయనేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో శనివారం వైయస్సార్ విగ్రహం వద్ద వైసీపీ కుటుంబ సభ్యులు, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో ఇలాంటి విగ్రహ ధ్వంశాలు, మా పార్టీ నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎల్లవేళలా ఇది ప్రభుత్వం ఉండదన్నారు. ఇలాగే కొనసాగితే వడ్డీతో సహా తిరిగి ఇస్తామన్నారు. అలాంటి అరాచకాలు



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు



వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు,కార్యకర్తలు శ్రేణులు

పాల్పడితే వైయస్సార్ కుటుంబ సభ్యులు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడల్లా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా తరలి వెళ్లి కోడి వంక వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘసంస్కర్త,స్వతంత్ర సమరయోధుడు,భారతరత్న, దాదాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర సహాయ కలేకూర్తి ఉషారాణి, జిల్లా ఉపాధ్యక్షుడు మారేంపల్లి మారెన్న, కనేకల్ పట్టణ మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, వైయస్సార్సీపి ఎస్ పి సి సభ్యుడు గౌని ఉపేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, జయరామ్ రెడ్డి,అనుబంధ సంఘాల నేతలు ఆర్కే బద్రి, సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, వేమన,మకుబుల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**యాడికి, డిసెంబర్ 6 :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు. మాల మహానాడు నాయకులు. వివిధ సంఘం నాయకులు పాఠశాల ప్రధాల ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు విడివిడిగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాల మహానాడు నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి పండు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, అధికార ప్రతినిధి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి జానకి రాముడు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు నరసింహులు, సూర్యుడు, వెంకటరాముడు, రామాంజనేయులు, కుళ్లాయప్ప, నాగార్జున, సుబ్బరాయుడు, సూర్యనారాయణ, మాల మహానాయకులు సురేష్, ఇన్నయ్య, కుళ్లాయప్ప, ఇమ్మానియేల్, తిరుపాలు, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురండి

## తాడపతిలో ప్రజాదర్బార్.. ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డికి వినతి పత్రం.. యాడికి యువకులు..

**యాడికి, డిసెంబర్ 6 :**

తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి తాడిపత్రి పట్టణంలోని స్వగృహంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా యాడికి మేజర్ పంచాయితీ కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న పంచాయతీ కొత్త కాంప్లెక్స్‌ను 2018లో మాజీ శాసనసభ్యులు జె.సి. ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో స్పూర్త స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో అధునాతన కాంప్లెక్స్ నిర్మించి పంచాయితి కార్యాలయానికి ఇచ్చినారు.కానీ అదే సంవత్సరంలో కొంతమంది కాంప్లెక్స్ లో షాపులను రిజర్వేషన్ ప్రకారం బాడుగకు ఇవ్వాలని కోర్టుకు వెళ్లడంతో నిరుపయోగంగా మారాయి పంచాయతీ కాంప్లెక్స్ ను ఉపయోగంలోకి తెస్తే బాగుంటుందని, దాదాపుగా సంవత్సరం నుండికొంతమంది వ్యక్తులు పంచాయతీకి ఆదాయంలేకుండా కోర్టు ఆదేశాలు బేఖాతారు చేసి కాంప్లెక్స్ ను, వాడుకుంటున్నారని ఎవరైతే కోర్టుకువెళ్లారో వారితో మాట్లాడి కోర్టులో కేసువెనుకకుతీసుకునే విధంగా చేస్తే పంచాయితీకి ఆదాయం లక్షల్లో వస్తుందని ఈ పంచాయితీ కాంప్లెక్స్ వల్ల ఏడాదికి దాదాపు 8 లక్షల నుండి10 లక్షలవరకు ఆదాయం వచ్చే అవకాశంఉంది.అదే విధంగా గడచిన ఏడు సంవత్సరాల కాలంలో ఒక్కొక్క



ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న యాడికి యువకులు

షాపునకు క్రింద ఆరు షాపులు,మొదటి అంతస్తులోవిశాలమైన షాపునకు రమారమి నెలకు ఏడువేల రూపాయలు,బాడుగ వేసుకున్నగడచినఏడు సంవత్సరాలకాలంలో యాబ్బైలక్షల నుండి,డెబ్బై లక్షలవరకు పంచాయతీకి వచ్చేఆదాయం పోయినది.బస్టాండ్‌లో ఖరీదైన కాంప్లెక్స్ నిరూపయోగంగా మారింది. కనుక దీని మీద శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి పెడితే సమస్య పరిష్కారం అవుతుందని తెలపడంతో శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే కాంప్లెక్స్ ను తెరిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు అచ్చు కట్ల భాష,ఫిరోజ్ బాషా, కోటవీధి షేక్షా, బోయ పాండు, చిట్టెం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు

# అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

**గుత్తి, డిసెంబర్ 6:**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం గుత్తిలో వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద వివిధ రాజకీయ పార్టీల ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్దగా గల అంబేద్కర్ విగ్రహానికి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్సిపి , ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుంతకల్లు రోడ్డులో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు భారత రాజ్యాంగ నిర్మాతగా భావితరాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గదర్శకుడని కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే గుత్తిఆర్ఎస్ లోని అంబేద్కర్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మరియు గుత్తి డీజిల్ షెడ్ బ్రాంచ్ మరియు ఓపెన్ లైన్ బ్రాంచ్ నాయకులు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు వారితో పాటుగా బహుజన సమాజ్ పార్టీ నాయకులు



బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు






వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధు

# వైయస్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్

**కనేకల్, డిసెంబర్ 6:**

కలేకల్‌లో శుక్రవారం రాత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహం కుడి చేయి పాక్షికంగా ధ్వంసం చేసిన కలేకూర్తి బోయ ధనుంజయను అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోయ ధనంజయ (31)తాగిన మత్తులో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహంపై రాయి విసరగా విగ్రహం కుడిచేయి పాక్షికంగా విరిగిపోవడంతో గుర్తించిన స్థానికులు స్టేషన్ కు సమాచారం అందించగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేశామన్నారు. ధనుంజయ పై క్రైమ్ నెంబర్ 106 /2025 %బ/ం%324(2)196(1)బన్స్ గా కేసు నమోదు అవ్వడం జరిగింది. ధనుంజయను పూర్తిగా విచారించి రాయదుర్గం జుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



పినేపల్లి గ్రామంలో రెండు ఇళ్లలో తలుపులు బీరువాలలు పగలు కొట్టిన దొంగలు

# రెండు ఇళ్లల్లో చోరీ

**తలుపులు, బీరువాలు ధ్వంసం చేసిన దొంగలు.. మూడు లక్షల పోస్ట్ ఆఫీస్ బాండ్లు చోరీ.**

**యాడికి, డిసెంబర్ 6 :**

మండలంలోని పినేపల్లి గ్రామ శివారులో ఉన్న ఉన్న నాగేంద్ర. పకీరప్ప ఇళ్లలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు తలుపులు ధ్వంసం చేసి బీరువాలు పగలగొట్టి దోచుకున్నారు. పకీరప్ప ఇంటి బీరువాలో ఉన్న లక్ష 50 వేల రూపాయలు గల పోస్ట్ ఆఫీస్ రెండు బాళ్లు తీసుకొని వెళ్ళినట్లు బాధితుడు తెలిపారు. పకీరప్ప కడపలో పని చేస్తూ ఇక్కడే ఉంటున్నాడు. అప్పుడప్పుడు వచ్చి వెళ్లేవాడు. నాగేంద్ర కొద్ది రోజుల కింద చనిపోవడంతో దినాల కోసం వేరే గ్రామానికి కుటుంబీకులు వెళ్లారు. రెండు ఇళ్లకు తాళం వేసి ఉండడంతో గుర్తుతెలియలి దొంగలు రెండు ఇళ్ల తలుపులు పగుల గొట్టి ఇంట్లో ఉన్న బీరువాల్లో సోదా చేశారు.ఇంట్లో ఏమి లేకపోవడంతో పకీరప్ప ఇంట్లో ఉన్న రెండు పోస్ట్ ఆఫీస్ బాండ్లు తీసుకుని వెళ్లారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన సలానికి చేరుకొని పరిశీలించారు.



తలుపులు, బీరువా ధ్వంసం చేసిన దృశ్యం దొంగలు ఉపయోగించిన ఇనుప గునపం

# మహెూన్నతుడు అంబేద్కర్

**బిఎస్పీ, వైసీపీ దళిత నాయకులు..**

**పామిడి, డిసెంబర్ 6:**

దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహెూన్నతుడని బిఎస్పీ వైసీపీ దళిత నాయకులు కొనియాడాడు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని శనివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, వైసీపీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మునగల రంగనాయకులు మాట్లాడుతూ పేదవారు ధనికులంతా సమానమేనని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందుపరచిన అంబేద్కర్ దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఒకరన్నారు. అణగారిన కులంలో జన్మించి ఉన్నత విద్యనభ్యశించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలందించిన మహనీయుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ వైసీపీ దళిత, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న మునగల రంగనాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు

## రాజ్యాంగ ప్రదాతకి నివాళులు

### తెదేపా నాయకులు..

**తనకల్లు, డిసెంబర్ 6:**
తనకల్లు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెదేపా కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తొట్లీ రెడ్డిషేకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రూపు కర్త ప్రదాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించి ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పిజి మల్లి కార్జున, శ్రీధర్ రెడ్డి, రవీంద్ర, రవింద్రరెడ్డి, చంద్రప్ప, ఓబులేసు,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

### యంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్..

**నల్లమాడ, డిసెంబర్ 6 :**
భారత రాజ్యాంగ పితామహుడు, సామాజిక న్యాయదీప్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం నల్లమాడ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ ఉద్యోగులు, స్థానిక ప్రజలు, పత్రికా ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలతో నివాళి ప్రకటించారు. దేశ నిర్మాణంలో, ముఖ్యంగా సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం అంబేద్కర్ చేసిన సేవలను స్మరించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వేమనారాయణ మాట్లాడిన అంబేద్కర్ జీవితమే ఒక స్ఫూర్తి ప్రదీపం అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం కారణంగానే నేటి భారతదేశంలో ప్రతి వ్యక్తికి హక్కులు, అవకాశాలు, రక్షణ లభిస్తున్నాయని గుర్తుచేశారు. "సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి, మహిళల సాధికారతు ఈ మూడు అంశాల్లో ఆయన చేసిన విప్లవాత్మక కృషి దేశానికి కొత్త దిశ చూపింది. వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అంబేద్కర్ ఆలోచనలు యుగ యుగాల పాటు ప్రసక్తి కలిగిస్తాయి" అని పేర్కొన్నారు.
యంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగమే మా దేశానికి బలమైన పునాదిగా నిలిచిందని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మూల్యాలను



అంబేద్కర్ విగహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రతి పౌరుడికి అందించిన మహనీయుడి వ్యక్తిత్వం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. "అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ సమాజంలో అసమానతలను దూరం చేయడానికి జీవితాంతం శ్రమించారు. ఆయన చూపించిన మార్గంలో నడిచి సమాన భారత నిర్మాణం కోసం కృషి చేయడం మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. అంబేద్కర్ బోధనలను గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు చేరవేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఎఫ్ జాతీయ నాయకులు ఆనంద్, ఆంధ్రప్రభ పత్రిక జిల్లా బ్యూరో ఇంచార్జ్ కె. ప్రసాద్, స్థానిక నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

### నివాళులు అర్పించిన వైసీపీ నేతలు..

**తనకల్లు, డిసెంబర్ 6:**
వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ ఆదేశాలతో తనకల్లు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి వైస్సార్సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాయి. ఈ సందర్భంగా కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రూపుకర్త అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, దేశాయ్ సంజీవరెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, బి ఎస్ కలాం,మండల కమిటీ సభ్యులు నరేంద్రనాథ్, లక్ష్మిరెడ్డి, బిఎస్ నిజాం, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, మండ్లిపల్లి మాధవరెడ్డి,సూర్యనారాయణ, భయ్యా రెడ్డి, ప్రకాష్, హరినాథ్, శంకర, ఎంబి నరసింహులు, జింక మూతి చంద్ర, కొర్ల నర్సిరెడ్డి, గొర్ల విశ్వనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, ఇందుకూరు విశ్వనాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి, కడపల మాధవరెడ్డి, హేమశేకర్ రెడ్డి,పూల శంకర, డాక్టర్ ఇమామ్ సాబ్, సానే వారి పల్లి రమణ, భీమన్న భీమన్న, డీలర్ నరసింహులు, గంగాధర్,శంకర, గోపాల్ నాయక్, చంద్ర నాయక్,విజయ్ కుమార్,జె రమణ, కిష్టా, తిరుపాల్, శంకర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన దళిత నాయకులు, అభిమానులు

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

**అమరాపురం, డిసెంబర్ 6:**
అమరాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనంలో శనివారం దళిత నాయకులు ఆధ్వర్యంలో 69వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి సుస్థిరమైన లిఖితమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించారని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





కృష్ణాజలాలకు పూజలు చేస్తున్న నాయకులు. కృష్ణాజలాల్లో ఈత కొడుతున్న నాయకులు

## కృష్ణాజలాలకు జలహారతి

### లక్ష్మీనారాయణ.. గుండుమల చంద్రప్ప..

**రోళ్ల, డిసెంబర్ 6 :**
మడకశిర మండలం గుండుమల గ్రామం వద్ద కృష్ణాజలాలకు శనివారం రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప జలహారతి ఇచ్చారు. మడకశిర నియోజకవర్గ అమరాపురం చెరువుకు సృజల స్రవంతి పథకంలో భాగంగా కృష్ణ జలాలు కాలువ ద్వారా విడుదల చేసిన సందర్భంగా గుండుమల గ్రామం దగ్గర హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణ జలాలకు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కరువు సీమకు కృష్ణ జలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ



నాయకుల ఫొటోలకు జలాభిషేకం చేస్తున్న దృశ్యం

మడకశిర ప్రాంతానికి కృష్ణ జలాలు తీసుకొని రావడానికి అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే రాజుకి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ధన్యవాదాలు తెలిపారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రోళ్ల, డిసెంబర్ 6 :**
మండల పరిధిలోని పిల్లిగుండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం భారత రత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి .ఎం సుధాకర్ మాట్లాడుతూ వెనుకబడిన అస్పృశ్య కులం అయిన మెహర్ కులము లో 1891 లో మహారాష్ట్ర లో జన్మించిన అంబేద్కర్ ఎంతో కష్టపడి చదివి మేధావిగా ఆనాటి సమాజంలో గుర్తింపబడి రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షుడు గా నియమితుడై విభిన్న కులాలు, మతాలు, జాతులు ఉన్న భారత ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకుని వచ్చి అందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక హక్కులు తో అందరూ కలసిమెలసి జీవించాలనే సమున్నతమైన ఆశయం తో రాజ్యాంగం రాసారన్నారు. ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

### డాక్టర్ బసవరాజు ..

**అమరాపురం, డిసెంబర్ 6:**



అమరాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బసవరాజ్, నిర్వహకులు రమేష్ బాబు పేర్కొన్నారు. అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో కంటి వ్యాధి నిపుణులు హిందూపురం శ్రీ సాయి కృష్ణ నేత్రాలయం డాక్టర్ కృష్ణ మోహన్ జింక ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు. కంటి ఆపరేషన్ చేయించుకోవాలనుకున్న వారు ఒరిజినల్ ఆధార్ కార్డ్, ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.

## అగళిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**అగళి, డిసెంబర్ 6 :**
అగళిలో టిడిపి నాయకులు డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి జెడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదవారు ధనికులంతా సమానమేనని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందుపరచిన అంబేద్కర్ దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఒకరన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్నిరచించారని అన్నారు. అంబేద్కర్ అణగారిన కులంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యశించారన్నారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశానికి తొలిన్యాయశాఖ మంత్రిగా అనేక సేవలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా సాధన కోసం ప్రతిఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి తో పాటు క్లస్టర్ కోకన్వీనర్ కమ్మరి శివన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్, మాజీ సర్పంచ్ నింగన్న,



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మండల టిడిపి నాయకులు

నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, పంచాయతీ వార్డ్ మెంబర్ నాగరాజు, సీనియర్ నాయకులు రాజగోపాల్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మండల పూజ

**తలుపుల, డిసెంబర్ 6:**
అయ్యప్ప స్వామి 33వ అయ్యప్ప స్వామి మండలపూజ శనివారం ఘనంగా నిర్వహించారు.



అయ్యప్ప స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన మండల పూజ లో అయ్యప్ప స్వామి భక్తులు భారీగా పాల్గొన్నారు. గురుస్వామి రామాచారి అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. మండల పూజలో మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప లు పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి పాటలు ఆలపించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా భారీగా మండల పూజ ను తిలకించారు. అనంతరం భక్తులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అయ్యప్ప స్వామి నీ ప్రత్యేక పల్లకీలో ఉంచి భజన బృందాలు, కోలాటం ప్రదర్శన లు ముందుకు సాగగా మండల కేంద్రంలో నీ ఎగువపేట, ప్రధాన వీధి, బలిజపేట,కుమ్మర పేట, టీచర్ కాలనీ, ప్రకాష్ నగర్, యస్ టీ కాలనీ, బి సి కాలనీ ప్రాంతంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్పలు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామికి రుద్రాభిషేకం

**అమరాపురం, డిసెంబర్ 6:**
కర్ణాటక రాష్ట్రం పావుగడ నియోజకవర్గం నిడుగల్లు క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజాము నుండి రుద్రాభిషేకం, అభిషేకం, కుంకుమార్చన, ప్రాకారోత్సవం పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు, ప్రధాన అర్చకులు హరీష్ బట్టలు నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థప్రసాద్ వచ్చిన భక్తాదులకు అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అమరాపురం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కుబడులు తీర్చుకున్నారు.



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూలతో అలంకరణ

## టిడిపిలో చేరిన వైకాపా నాయకులు

**రొళ్ల, డిసెంబర్ 6 :**
మండల పరిధిలోని కొడగారిగుట్ట గ్రామంలో 9 మంది వైకాపా కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అనంతరం వారిని కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు సూచించారు. తెలుగుదేశం పార్టీ లో చేరిన వారిలో నరసింహమూర్తి, నాగరాజు, నవీన్, హరీష్, కెంచప్ప, సిద్ధగంగమ్మ, రూప, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ,సింగల్ విండో




పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

డైరెక్టర్ భరత్,క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, కో-క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్,పంచాయతీ అధ్యక్షులు దొడ్డిరప్ప, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు..

## బంగారుపాళ్యం తారు రోడ్డు గుంతలమయం

### ఇబ్బందుల్లో గ్రామస్తులు. .

**అమరాపురం, డిసెంబర్ 6:**
అమరాపురం- బంగారుపాళ్యం రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. వాహన చోదకులు తెలిపారు. ప్రతిరోజు బంగారుపాళ్యం నుంచి అమరాపురం, వివిధ గ్రామాలకు వెళ్లాలంటే ఈ రోడ్డుపైనే వెళ్లవలసి వస్తుందని గుంతల మయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,. పాఠశాలలకు విద్యార్థులు కాలినడకన వెళ్లాలన్న, గుంతలే గుంతలు ద్విచక్ర వాహనాలలో వెళ్లాలన్న ఎక్కడ క్రింద పడిపోతామని భయాందోళనలో బంగారు పాల్యం గ్రామస్తులు వాపోయారు. గతంలో సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం శూన్యమని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అమరాపురం నుంచి బంగారు పాల్యం తారు రోడ్డు మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రోళ్ల, డిసెంబర్ 6 :**
మడకశిర మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు వివిన్ మాలింగప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మడకశిర పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కే భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కులు, విద్యా విస్తరణ కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం ఆయన చేసిన కృషి భారతీయ చరిత్రలో చిరస్థాయిగా



స మాట్లాడుతున్న యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు భూతన్న



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న యూటీఫ్ నాయకులు

నిలిచిపోయిందని తెలిపారు. రాజ్యాంగానికి రూపశిల్పిగా అంబేద్కర్ ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి అక్షయ సేవలు అందించారని, ఆయన సూచించిన "జ్ఞానం పొందు, కష్టపడు, సంఘటితం అవ్వు" అనే మార్గదర్శక సూత్రాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయన్నారు. అంబేద్కర్ జయంతి ఒక వేడుకకే పరిమితం కానిదని, ఆయన ఆలోచనలు, విలువలు, న్యాయం%-%సమానత్వం పట్ల అంకితభావాన్ని ప్రతిరోజూ ఆచరిస్తే గానీ నిజమైన నివాళి కాదని అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఇ. నరసింహమూర్తి పి. ఓబన్న, నంజప్ప పాల్గొన్నారు.



గుంతలమయమైన బంగారుపాళ్యం తారు రోడ్డు



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేస్తున్న సర్పంచ్ అయ్యమ్మ

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి

సర్పంచ్ కుమారి అయ్యమ్మ..

**కోసిగి, డిసెంబర్ 6 :**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోసిగి సర్పంచ్ కుమారి అయ్యమ్మ, ఈ ఒపీఆర్డీ ఈ శ్వరయ్య స్వామి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మేజర్ పంచాయతి అయిన కోసిగి పంచాయతీ కార్యాలయంలో శనివారం నాడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యమ్మ,ఈ ఓపిఆర్డీ ఈ శ్వరయ్య స్వామి లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ . ఆర్థిక,సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన జీవితకాలం పోరాడారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యరాజు, యువ నాయకులు రాజేష్, పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కోసిగి మూడవ వార్డులో పర్యటించిన డీపీఓ భాస్కర్

## జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీలు

**కోసిగి, డిసెంబర్ 6 :**

కోసిగిలో జిల్లా పంచాయతీ అధికారి, కోసిగి మండలం స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ శనివారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కోసిగి టౌన్ 3 వార్డులో రెండు డెంగ్యూ కేసులు నమోదు అయిన నేపథ్యంలో మూడవ వార్డు కు నేరుగా వెళ్లి అక్కడ ప్రస్తుత పరిస్థితి ని కాలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బంది కి ఆయన సూచించారు అలాగే కాలనిలో లీకేజీ వాటర్, డ్రైనేజీల శుభ్రతను ఆయన పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిసరాలు,డ్రైనేజీల పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అనంతరం సంత మార్కెట్ లోని అంగన్ వాడి%×% సెంటర్ ను కేజీ స్కూల్ ను ఆయన సందర్శించి ఫుడ్ స్టాక్ ను పాఠశాల పరిసరాలను తనిఖీ చేశారు. అలాగే రికార్డులను సైతం పరిశీలించడం జరిగింది.మండలం లోని అదికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఇందులో ఎంపిడిఓ మహబూబ్ బాషా, ఈఓపిఆర్డీ ఈ శ్వరయ్య స్వామి, సర్పంచ్ అయ్యమ్మ, వైద్య సిబ్బంది,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**తలుపుల, డిసెంబర్ 6 :**

కుర్లి గ్రామ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించిందిద. ప్రజాదర్బార్‌కు తలుపుల మండలం కుర్లి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

## ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 6:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజు, మండల ఉపాధ్యక్షులు సతీష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ కొనియాడారు. శనివారం పెద్దకడబూరు గ్రామంలోని పలువురు నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక గ్రామ సచివాలయం - 2 నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు, సతీష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గంలో జన్మించి బడి బయటనే చదువుకొని అనేక అవమానాలు దిగమింగి, ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రపంచ మేధావిగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త అన్నారు . ఆయన రాసిన రాజ్యాంగాన్ని భారతదేశం అనుసరిస్తుందని తెలిపారు. జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలకు, తొంబైశాతం ఉన్న అణగారిన వర్గాలకు మధ్య ఒక స్పష్టమైన సైద్ధాంతిక గీత గీశారన్నారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర్ణ సమాజానికి, సమసమాజం, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి మధ్య 'సామాజిక రాజకీయ సాంస్కృతిక భావజాల పోరాటం చేశారని గుర్తు చేశారు. భారత ప్రజలందరి మధ్య స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర' భావాలు విరజిల్లాలని కలలను రాజ్యాంగంలో పొందుపరిచాడని కొనియాడారు. బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం అగ్రవర్ణాల వారే పాలకులై, అణగారిన వర్గాలను బానిసలుగా మార్చకూడదని భావించాడన్నారు. అంతటి విశాల భావాలు ఉన్నవాడు కాబట్టే అంబేద్కర్ వర్ధంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకందించాడన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంబన్న, నాగరాజు, సామేలు, ఏసన్న, రాజ్ కుమార్, దేవపుత్ర, జయన్న, బజారి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పిస్తున్న కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు





సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు
అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

# హెల్మెట్ వాడండి - ప్రాణాలు రక్షించుకోండి

## కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి..

**కోసిగి, డిసెంబర్ 6 :**

ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు తలకు హెల్మెట్ ధరించడం ఒక చిన్న చర్యలా కనిపించినా, అది ప్రతి రైడర్‌ను ప్రమాద సమయంలో పెద్ద ప్రమాదాల నుండి కాపాడే అత్యంత ముఖ్యమైన భద్రతాపరమైన అలవాటుఅని. రెండు చక్రాల వాహనం నడిపే ప్రతి వ్యక్తి, వెనుక కూర్చున్న ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకోవాలని కోసిగి ఎస్సై రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నాడు ఆయన మోటర్ సైకిల్ వాహన దారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు ..అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ఎందుకు దరించాలంటే తలకు రక్షణ అని, ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్రమైన గాయాలు కాకుండా కాపాడాంతోపాటు

ప్రాణాలను కూడా కాపాడుతుందని తీవ్రమైన రోడ్ యాక్సిడెంట్లలో హెల్మెట్ ప్రాణాపాయాల అవకాశాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన అన్నారు. మెదడు గాయాల నివారణ మెదడుకు దెబ్బ తగిలే ప్రమాదాన్ని తగ్గిస్తుందని. గాలి, దూళి, పురుగుల నుండి రక్షణ.కల్పిస్తూ రైడింగ్ సమయంలో కళ్లలోకి దూళి, పురుగులు, చెత్త రాకుండా కాపాడుతుందన్నారు. వాతావరణ ప్రభావం తగ్గిస్తుందని వేడి, చలి, గాలి వేగం వంటి ప్రభావాలను నియంత్రిస్తుందన్నారు. ట్రాఫిక్ నియమాలకు అనుగుణం చట్టాన్ని పాటించడం ద్వారా మీకు మరియు మీ కుటుంబానికి భద్రత, గౌరవం. దక్కుతుందన్నారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుందని. హెల్మెట్ ధరించడం ద్వారా రైడింగ్‌లో నమ్మకం, ఫోకస్ పెరుగుతుందన్నారు . హెల్మెట్ వాడటం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రమాదం ఎప్పుడైనా, ఎక్కడైనా జరగవచ్చునని రోడ్డు పరిస్థితులు, ఇతరుల తప్పులు మన నియంత్రణలో ఉండవని అన్నారు. కాబట్టి హెల్మెట్ ధరించడం మనం తీసుకునే అత్యంత సులభమైన , శక్తివంతమైన భద్రతా చర్య అని రమేష్ రెడ్డి తెలిపారు.




హెల్మెట్ వినియోగంపై ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రమేష్ రెడ్డి



హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ఎస్సై నిరంజన్ రెడ్డి..

**పెద్దకడబూరు, డిసెంబర్ 6 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామం వద్ద జాతీయ రహదారి 167పై ఎస్సై నిరంజన్ రెడ్డి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించని 39 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ. 1,035 చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, తద్వారా ప్రమాదాల నుంచి బయట పడవచ్చునని తెలిపారు. హెల్మెట్ ధరించడంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో వినతిపత్రం అందజేస్తున్న తెలుగు బసప్ప

## ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని వినతి

**పెద్దకడబూరు, డిసెంబర్ 6 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన తెలుగు బసప్ప తన ఇంటి పైన వెళ్లిన విద్యుత్ తీగలను తొలగించాలని శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో జరిగిన ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు బసప్ప మాట్లాడుతూ తన ఇంటి మీద వెళ్లిన మెయిన్ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. వీటిని తొలగించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటిపైన వెళ్లిన విద్యుత్ తీగలతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నామని తెలిపారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తమ ఇంటిపై వెళ్లిన విద్యుత్ తీగలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం భూమి పూజ

**పెద్దకడబూరు, డిసెంబర్ 6 :**

నల్లచెరువు మండలం పంతులచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం భూమి పూజ చేసి పనులు కదిరి శాసనసభ్యులు ్ర కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండలం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బెస్త సేవా సంఘం నాయకులు. పేర్లు నమోదు చేసుకుంటున్న దృశ్యం

# బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 6 :**

బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో శనివారం పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఆలంబన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొని అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అదించారు. 150 మందికి పైగా పేదలు పాల్గొని వైద్య చికిత్స చేయించుకున్నారు. తదనంతరం ఉచిత భోజనం అందించారు. అంతకుముందు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని, మానవసేవే మాధవసేవ అని ఆరోగ్యం బాగుంటేనే మనిషి మనుగడ,దేశ సౌభాగ్యం కలుగుతుందన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను నెరవేర్చే దిశలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కంకణ బద్ధులం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా మందులు ,భోజన ఏర్పాట్లు చేసిన ఆలంబన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మేక జనార్ధన, సవేరా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు గంగప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ట్రెజరర్ నాగేంద్ర, జిల్లా నాయకులు శంకర్,పామిడి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ,ప్రసాద్, నాగరాజు,వెంకీ,వెంకట, వెంగముని, తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో చికిత్స అందిస్తున్న కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది





వేపనూనె, కషాయంతో పిచికారి చేసేందుకు సిద్ధమవుతున్న రైతు కేపీ యల్లప్ప. కషాయాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయాలి

**పెద్దకడబూరు, డిసెంబర్ 6 :**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలను సాగు చేయాలని కర్నూలు జిల్లా ఎన్పీఎం ఎంటీ అనిల్ కుమార్ సూచించారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో రైతు కేపీ యల్లప్ప పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో వచ్చే చీడపీడలను అరికట్టేందుకు రైతులు ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులను వినియోగించడంతో సాగు వ్యయం పెరిగిపోయి నాణ్యత లేని ఉత్పత్తులు వస్తాయన్నారు. వేరుసెనగ, మొక్కజొన్న, టమోటా, గోరుచిక్కుడు పంటలకు పచ్చదోమ, తెల్లదోమ పురుగు నివారణకు వేప గింజల కషాయం, అజ్ఞాస్త్రం కషాయాలు వాడడం వలన తెగుళ్ల మరియు పురుగులను అరికట్టేందుకు కషాయాలు ద్రావణాలు ఉపయోగించాలని సూచించారు.

బసలదొడ్డి గ్రామంలో శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం నందు రైతులకు కావలసిన కషాయాలు, ద్రావణాలు నవధాన్యాలు, పెరటి తోట విత్తనాలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయనిక ఎరువులు తగ్గించి, ప్రకృతి వ్యవసాయ ఎరువులను తయారు చేసుకొని రైతులు సాగు చేయాలన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎఫ్ఎంటీ శ్రీశైలం, చిన్న ఈరన్న, హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.





మొక్కజొన్న పంటలో పిచికారి చేస్తున్న దృశ్యం



విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి

# నేతాజీ స్కూలులో ఉచిత ట్యాబ్‌ల పంపిణీ

## ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి..

**బద్వేల్, డిసెంబర్ 6:**
బద్వేల్ పట్టణంలోని మహమ్మద్ కాలనీలో ఉన్న నేతాజీ స్కూలు విద్యార్థులకు ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 10 మంది విద్యార్థులకు చిల్డ్రన్స్‌డే సందర్భంగా ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మిగతా విద్యార్థులకు శనివారం అందించారు. మొత్తం 21 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి ఉచిత ట్యాబ్‌ల పంపిణీ చేశారు. అర్హులైన మిగతా విద్యార్థులకు కూడా త్వరలో ట్యాబ్‌లు అందజేస్తామని తెలియచేశారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**ముద్దనూరు, డిసెంబర్ 6:**
స్థానిక జెసి రంగారెడ్డి మెమోరియల్ ఐటిఐలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ సుబ్బారావు తెలిపారు. ముద్దనూరు తాడిపత్రి జాతీయ రహదారిలో ఉన్న ఐటిఐ లో, కీ.శే. గజ్జల రాఘవరెడ్డి ఆశీస్సులతో, కరస్పాండెంట్ జి వెంకట్ భగవత్ రంగారెడ్డి, ప్రిన్సిపాల్ తాటి సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో హెూలీ స్టిక్ హాస్పిటల్స్ యజమాన్యం ఎన్టీఆర్ వైద్య సేవ అనుసంధానంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగు సేవా కార్యక్రమంలో శిబిరానికి వచ్చిన వారికి బిపి షుగర్ ఈసీజీ 2 డి ఏకో పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆవుల్లో నులిపురుగుల నివారణ ముఖ్యం

**రామకుప్పం, డిసెంబర్ 6:**
రైతుల ఆవులకు నులిపురుగుల నివారణ చేయాలని సంగం డైరీ జోనల్ మేనేజర్ అమ్మినేని రవి తెలిపారు. శనివారం మండలంలోని నక్క బాలేపల్లి గ్రామంలో సంగం డైరీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నిర్మూలన వల్ల ఆవు ఆరోగ్య పరిస్థితి, పాల నాణ్యత ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. అనంతరం నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అనిల్ కుమార్ వైద్యులు ప్రభాకర్ సూపర్వైజర్ సురేష్ మురళీమోహన్, అనంతప్ప, రమేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకరప్ప రైతుల పాల్గొన్నారు.


ఆవుల్లో నులిపురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సంగం డైరీ సిబ్బంది

# అంబేద్కర్‌కు నివాళులు

## ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి..

**అనంతపురం, నవంబర్ 6 :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు శనివారం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన కుల నిర్మూలనకై, అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహెూన్నమైన వ్యక్తి డా.బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను మనం అంబేద్కర్ ను స్మరించుకుంటూ దేశ ఆర్థిక వేత్తగా భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశానికి వినలేని సేవ చేసారని కొనియాడారు. భారతదేశం మొదటి న్యాయ కేంద్ర మంత్రిగా కూడా అంబేద్కర్ పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు,శ్రీకాంత్ రెడ్డి, మన్మధేశ్వర్ రెడ్డి , బండి రమేష్ బాబు ,ధనంజయ రెడ్డి, నట శేఖర్, సంతోష్ కుమార్, వైభవ్, కళాశాల ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం..

## జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు గ్రామకమిటీ సభ్యులు సైన్యంగా మారాలి.. ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి..

**అట్లూరు డిసెంబర్ 6:**
గ్రామ కమిటీలు రాబోవు రోజుల్లో వైఎస్సార్సీపీకి తిరుగులేని సైన్యంగా మారాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. మండలంలోని కొండూరు గ్రామంలోని దున్నుతల రాజగోపాల్ రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దున్న తల రాజగోపాల్ రెడ్డిఅధ్యక్షతన గ్రామ, వార్డు కమిటీల నియామక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా నిర్మించుకునేందుకే గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నిఖార్సైన కార్యకర్తలను మాత్రమే కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. ఇప్పటిదాకా పార్టీ ప్రజల్లో ఉందంటే అందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు, ప్రజల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఉన్న తిరుగులేని అభిమానం, కార్యకర్తల రెక్కల కష్టమే కారణాలని తెలిపారు. గ్రామ కమిటీలు పార్టీకి మంచిదని అదే విధంగా కార్యకర్తలకూ మంచిదని


వైకాపా నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ఈనెల 19 కల్లా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎం కావడం తథ్యమని గ్రామ కమిటీ అధ్యక్షుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నియోజకర్గంలో ఉగాది నాటికి 12వేల మందికి క్యూ ఆర్కోడ్తో ఉన్న గుర్తింపు కార్డులను అందజేస్తామని పేర్కొన్నారు. ఈనెల 21న వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా కమిటీల సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. రాబోవు రోజుల్లో అన్ని పనులు గ్రామ కమిటీల్లో ఉన్న వారి ద్వారానే జరుగుతాయని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు సెక్రటరీలను అన్ని విభాగాల అధ్యక్షులను రైతు యువజన విభాగ అధ్యక్షులుగా దున్నుతల వంశీకృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షులుగా పల్లెం వెంకట నర్సారెడ్డి, బో విల్లా నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, సిద్దయ్య, కావ్య, కళ్యాణ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి, కరెంట్ రమణారెడ్డి, రత్నాకర్, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బాలముని రెడ్డి, బోవిల్ల సూరారెడ్డి, మాధవరెడ్డి, నాగం లక్ష్మీనరసారెడ్డి,బో విల్ల. తిరుపాల్రెడ్డి, బోవిల్ల. పిచ్చి రెడ్డి, మాజీ డీలర్ కృష్ణారెడ్డి అగ్రహారం నర్సారెడ్డి భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**దువ్వూరు, నవంబర్ 6 :**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని దువ్వూరులోని తెలుగుగంగా ఆవరణంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తించుకొని భారత దేశ ప్రజల కోసము అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని దేశ అభివృద్ధి కోసం రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన చేసిన సేవలను ఎన్నటికీ దేశం మరిచిపోదని సేవలను కొనియాడటం జరిగింది. అలాగే దళితుల అభ్యున్నతి కోసం దళితుల రాజకీయ ఎదుగుదల కోసం అనేక చట్టాలను ఆర్టికల్స్ భారత


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాజ్యాంగంనందు రూపొందించి విచ్చిన్న జాతుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయడం జరిగిందని, ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎస్ ఐ ధనుంజయుడు,మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి , టిడిపి పట్టణ ఇన్చార్జి పాపినేని రాంబాబు , టిడిపి నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెస్టాది ఆశీర్వాదం, తాహిర్ హుస్సేన్ , తోట శేసయ్య రాయల్, అందే శ్రీనివాసులు , మొలక వీరన్న యాదవ్, మాచయ్య, బీఎస్పీ జిల్లా ఇన్చార్జి డీఎస్ జయరామ్, ది బుద్ధిష్ట్ సంస్థ జిల్లా అధ్యక్షులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే పరిటాల సునీత ..

**అనంతపురం, నవంబర్ 6 :**
నియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య నా వరకు వస్తే దానికి పరిష్కారం చూపించవచ్చన్నారు. మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీల విజేతలు

**ఎల్ఎన్ పేట, నవంబర్ 6 :**
మండలంలోని లక్ష్మీ నర్సు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో నిర్వహించిన మండలస్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు శనివారం ముగిసాయి. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత ,ప్రాథమి కోన్నత, కెజీబీవీ పాఠశాలలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నగా, వాలీబాల్, కబడ్డీ , కోకో, బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సీనియర్ వాలీబాల్ విభాగంలో ప్రథమ కెజీబీవీ, ద్వితీయ రావిచంద్రి, జూనియర్ వాలీబాల్ విభాగంలో ప్రథమ కరకవలస, ద్వితీయ రావిచంద్రి, సీనియర్ కబడ్డీ విభాగంలో ప్రథమ ఎల్ ఎన్ పేట, ద్వితీయ కరకవలస, జూనియర్ కబడ్డీ విభాగంలో కొమ్ము వలస ద్వితీయ రావిచంద్రి, సీనియర్ కోకో విభాగంలో ప్రథమ ఎల్ ఎన్ పేట, ద్వితీయ కెజీబీవీ, జూనియర్ కోకో విభాగంలో ప్రథమ కెజీబీవీ, ద్వితీయ కొమ్ము వలస, సీనియర్ బ్యాడ్మింటన్ ప్రథమ కెజీబీవీ, ద్వితీయ ఎల్ ఎన్ పేట, జూనియర్ బ్యాడ్మింటన్ ప్రథమ కెజీబీవీ ద్వితీయ ఎల్ ఎన్ పేట పాఠశాలలు క్రీడా కారులు విజేతలు గా నిలిచారు.కొత్తూరు లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి పోటీలకు


పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అర్హులని ఎం ఎస్ ఓ రాజేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం వై.సింహాచలం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఐ. కృష్ణ రావు, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్,దివ్యాంగు ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు లయన్ డాక్టర్ ఎం.కె.మిశ్రో, వైశ్య రాజు శ్రీనివాస రాజు,వూణ్ణ.పకీరు, జనసేన నాయకులు నగేష్ , వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులు

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ..

**రామకుప్పం, డిసెంబర్ 6:**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి నాయకులు ఇవాళ అర్పించారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

శనివారం పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అలాగే గ్రీన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ప్రజా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించి నేటికి వాటి అమలుతో ఉండడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని పోరాటం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాసిర్, రియాజ్, వెంకటేష్, గోవిందప్ప, భాస్కర్, రిజ్వాన్, వాజిద్, గ్రీన్ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతిష్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

# బిఎల్ఓలతో సమావేశం

## తహసీల్దార్ సంజీవరెడ్డి.. డిప్యూటీ ఎంపీడీవో హరికృష ..

**దువ్వూరు, నవంబర్ 6 :**
మండల పరిషత్ సభ భవనంలో దువ్వూరు మండలంలోని బూత్‌స్థాయి అధికారులు, సూపర్వైజర్లతో తహసీల్దార్ సంజీవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2002 మ్యాపింగ్ సంబంధించి శిక్షణ నిర్వహించడం, ప్రోగ్రెస్‌లో తక్కువగా ఉన్న వారికి పురోగతి పెంచాలని తెలిపారు. 2002-2025 సంబంధించి సంవత్సరానికి ఓటర్ల లిస్టులో తప్పులు దొర్లి ఉంటే వాటిని సరిచేసి ఎస్ఆర్ఎ మ్యాపింగ్ చేయాలని బూతు లెవెల్ అధికారులకు వారు తెలిపారు. బి ఎల్ వో లు ప్రతి ఒక్కరూ జిల్లా అధికారుల మేరకు క్రమశిక్షణతో పని చేయాలని, లేనిచో వారి పైన కఠిన చర్యలు తప్పని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, మండల సర్వేయర్ మదనమోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ షేక్ చాందిని, వీఆర్వోలు , పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

# అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**అట్లూరు, డిసెంబర్ 6:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలును అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన విగ్రహ కమిటీ కన్వీనర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలకి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ కన్వీనర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు చేయాలని, కార్మికుల సంక్షేమం కోసం, మహిళల హక్కుల కోసం, భావితరాల కోసం, వెనక పడ్డ తరగతుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి వినలేనివేని కొనియాడారు. త్వరలో ఎస్ వెంకటాపురం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ గురువు, పరసురాముడు, చండువాయి గంగయ్య, పెంచలయ్య, నరసింహులు, గాలి ఓబులయ్య, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కూటమి నేతలు

# రామకుప్పంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**రామకుప్పం, డిసెంబర్ 6:**
రామకుప్పం మండలంలో వాడవాడల అంబేద్కర్ 69 వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అఖిలపక్ష నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో ఈనాటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్ టి సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు సీతాపతి, రామ్మూర్తి, కృష్ణ నాయక్, రామకృష్ణప్ప, సలాం సాబ్, విశ్వనాథ్ ,నందా రెడ్డి, మహమ్మద్ రఫీ, జయశంకర్, రవి రెడ్డి, రఘు, వెంకటాచలం, నియాజ్, పెరుమాళ్, టీవీ రవి, అవినాష్, ఆదిల్, బాలు, సుబ్రి, మంజునాథ్, సురేష్, అలివేలమ్మ అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు.


జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న నితిన్ రెడ్డి

# ఎస్సీ ఎస్టీలకు సోలార్ ప్యానల్స్ వేగంగా మార్చాలి

**రామకుప్పం, డిసెంబర్ 6:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సోలార్ ప్యానల్‌ను ఎస్సీ ఎస్టీలకు అమర్చి వేగవంతం చేయాలని జెడ్పిటిసి నితిన్ రెడ్డి శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని రాజుపేట హంద్రీ-నీవా కాలువ వద్ద ప్రధాన రోడ్డు గుంతలు ఏర్పడి వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


69వ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కంది కుంట వెంకటప్రసాద్


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**ఆత్మకూరు, డిసెంబర్ 6:**
చేజర్ల మండలం మామూడురు గిరిజన కాలనీలో నెల్లూరు జిల్లా బహుజన సమాజ్ పార్టీ అడ్వైజర్ టి. కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ త్యాగాలు జ్ఞాపకం చేసుకుంటూ ఓటు గురించి చదువు గురించి అవగాహనా కల్పిస్తూ చైతన్యం పరిచనారు. భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బిఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పించిన నారు. నేడు సమాజంలో పేదలకు పొడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే వారి సర్వం బలంగా వినిపిస్తుందంటే వారికి తగిన రక్షణ గౌరవం పొందుతున్నారంటే దీనికి కారణం డాక్టర్ వి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు రక్షణ గౌరవం పొందుతున్నారంటే దాని కారణం అంబేద్కర్ రాజ్యాంగం అనుసరించారని విద్య చైతన్యాలను గురించి స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు వర్ణించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు జ్యోతి మాల్యాద్రి, కూని పెంచలయ్య, కూని వెంకటేశ్వర్లు, కూని తిరుపతి,డాక్క అరవింద్ స్థానిక గిరిజనులు శైలమ్మ వెంకటేశ్వర్లు, కూని. కొండయ్య, సినయ్య తదితరులు పాల్గొన్నారు


సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్న
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండల నాయకులు

# సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**రొళ్ల, డిసెంబర్ 6 :**
మండల టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ జయలక్ష్మి దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి పూజాకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, మడకశిర సీనియర్ టిడిపి నాయకులు రామక్రిష్ణప్ప, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ, వ్యవసాయధికారి వెంకటబ్రహ్మాం మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,వైస్ సర్పంచ్ రాజు,యువ నాయకులు ఆనంద్, రామచంద్రప్ప,అగళి మండలం నుంచి జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచు యాదవ్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాన్ని పొందారు. ఈసందర్బంగా ముఖ్య అతిథులను శాలువా తో ఘనంగా సన్మానించారు.


సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్న అగళి మండల నాయకులు


గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా..

## కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా.. జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు.. రాజకీయ నాయకుడు కాలేడు.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..


మాట్లాడుతున్న దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు. డిసెంబర్ 6:**
దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా, కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా అని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశ్నించారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డిపై ఆనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన నాయకుడి గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరం అయినా ప్రజల కోసం నిజాలు చెప్పే బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐదేళ్లు అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని మాఫియాలను పోషించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలనను చేసిన వ్యక్తి కూటమి ప్రభుత్వ పనితీరుపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మాఫియాలను పోషించారని, రాష్ట్ర వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని మంత్రి ఆరోపించారు. "దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనం" అని తీవ్రంగా దుయ్యభట్టారు. వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత దిగజార్చారని, పరకామణి హుండీల్లో దోపిడీకి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారుచేశారని, ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ వింత అని ఎద్దేవా చేశారు. రవికుమార్ కేసులో కేవలం 72 వేల రూపాయల చోరీ చేస్తే 14 కోట్లు ఎలా రాసిచ్చాడని ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తులను వైసీపీ నేతల పేరిట రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని మంత్రి ఆరోపించారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమలను అక్రమార్జనకు ఆదాయ వనరుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి పేరు పలికిన పాపం చుట్టుకుంటుందేమో అని అన్నారు. రవికుమార్ ఆస్తులు వైసీపీ పెద్దల పేర్లకు ఎలా మారాయి? ఎవరి ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ జరిగింది? విదేశీ కరెన్సీ దోపిడీ సాక్ష్యాలున్న కేసులో నిందితుడితో ఎలా ఒప్పందం చేసుకున్నారు? అన్న అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీడియో సాక్ష్యాలతో వందల కోట్ల స్వామివారి సొమ్ము దొంగతనం బయటపడితే చిన్న దొంగతనమని కొట్టిపారేసిన జగన్ దృష్టిలో పెద్ద దొంగతనం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను దోచుకున్న వైసీపీ చివరికి దేవుడి హుండీని కూడా వదలలేదని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసి, స్వామివారి ప్రతిష్టను దిగజార్చి, కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేశారని ఆగ్రహం వ్యక్తపరిచారు. మార్చి 12, 2024న టెండర్లు పిలిచినది, మే 8న ఫైనల్ చేసినది, మే 15న కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది కూడా వైసీపేనని వివరించారు. జూన్ 12 నుండి సరఫరా మొదలై జూలై 16, 17న పంపించిన నెయ్యిలో నాణ్యత లోపాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పసిగట్టి చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఇంత పెద్ద కల్తీ జరిగాక కూడా జగన్ రెడ్డి దానిని చిన్న తప్పు అని చెప్పడం ఆశ్చర్యకరం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేసిన ఉదంతం జరగలేదని, ప్రపంచం మొత్తం నివ్వెరపోయిందని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజునుంచే డ్రగ్స్, లిక్కర్, ఎర్రచందనం, భూకబ్జా మాఫియాలు రాష్ట్రంలో పెట్రిగిపోతున్నాయని చెప్పినా ఎన్నడూ పట్టించుకోలేదని గుర్తు చేశారు. "జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేడు" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా దుయ్యభట్టారు. "ప్రజలను దోచారు, రాష్ట్రాన్ని దోచారు, చివరకు దేవుడ్ని కూడా వదలలేదు. ఇప్పటికైనా స్వామివారి ముందు క్షమాపణ చెప్పి పాపాలు తగ్గించుకోండి" అని మంత్రి సూచించారు. జగన్మోహన్ రెడ్డి మూడు రోజులకొకసారి మీడియా ముందుకు వచ్చి పార్టీ బతికే ఉందని చెప్పుకోవడం ప్రజలకు నవ్వు తెప్పిస్తోందని విమర్శించారు. తిరుమలలో జరిగిన అపచారాలు బయటపడిన రోజే చంద్రబాబు గారు దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారని, దేవాలయాల ఆస్తుల రక్షణ, భక్తుల సౌకర్యం, ప్రసాదాల నాణ్యత, ఇవన్నీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా కొత్త విధానాలు రూపొందించామని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగించమని, ఇప్పుడు తిరుమలలో భక్తులు ప్రశాంతంగా, నమ్మకంతో దర్శనం చేసుకుంటున్నారని, ఇదే చంద్రబాబు గారి దార్శనికత, ఇదే హిందూ దేవాలయాల పట్ల ఆయనకున్న గౌరవం అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**సంగం, డిసెంబర్ 6:**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సంగంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గం ఇంచార్జ్ టి కృష్ణ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల ఇంచార్జ్ జ్యోతి మాల్యాద్రి, కొమ్మలపాటి శేషయ్య, ఆర్యవైశ్య నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక నాయకులు బత్తూరుపెంచలయ్య, గురిగేతిరుపాలు, మాముడూరు నరేష్, బద్దల మోహన్రావు కూని సురేష్ పాల్గొని అంబేద్కర్‌కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి కృష్ణ మాట్లాడుతూ మరణించి 69 సంవత్సరాలు గడిచిన ఆయన సూచించిన ఆయన కోరుకున్న రాజ్యాధికారం దిశగా బహుజనులు ఆలోచించడం మానేసి ఆయన జయంతులు వర్ధన్తులు విగ్రహాలు కోసం పోరాడుతూనే కాలం గడిపారు బహుజనులు ఇకనైనా మేల్కొని ఆయన ఆశయం కోసం పుట్టిన బహుజన్ సమాజ్ పార్టీ ని ఆదరించాలని కోరారు.

## సీఎస్‌కు ఎస్పీ స్వాగతం

**అనంతపురం, డిసెంబర్ 6:**
అనంతపురం జిల్లా పర్యటన నిమిత్తం శనివారం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్‌కి జిల్లా ఎస్పీ పి.జగదీష్ పూల మొక్క అందించి సాదర స్వాగతం పలికారు.



# హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

**ఆదోని, నవంబర్ 6:**
పోలీసులతో సమానంగా హోంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని విభాగాలు , బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నారన్నారు. సాధారణ డ్యూటీలు మొదలుకొని, క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హోంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు.
పదవీ విరమణ పొందిన ( శ్రీనివాస శెట్టి, శేషమ్మ, వీరమ్మ, హసినా బేగం) నలుగురు హోంగార్డులను జిల్లా ఎస్పీ ∩శాలువ, పూలమాలతో సన్మానించారు. ఒక్కొక్కరికి రూ. 2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ మోహన్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, హోమ్ గార్డ్ డిస్పీ ప్రసాద్ , పోలీసు వేల్పేర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి స్రవంతి సిఐలు మధుసుధన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగరాజా రావు, మన్సురుద్దీన్ , ఆర్ ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు మహేశ్వరరెడ్డి, హుస్సేన్, ప్రదీప్, కల్పన, మహాలక్ష్మీ పోలీసు, హోంగార్డు సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


హోంగార్డుల గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ . పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డును సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**రొళ్ల, డిసెంబర్ 6 :**
భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ వర్ధింతిని శనివారం వివిధ వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు.రొళ్ల, రత్నగిరి, కాకి గ్రామాల్లో తెదేపా నాయకులు కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, ఎ ఎస్ ఐ హీదాయాతుల్లా,సింగల్ విండో డైరెక్టర్ భరత్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రంగస్వామి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ నాయకుడు యరగుంటప్ప, పంచాయితీ అధ్యక్షులు నాగేంద్ర, నారాయణప్ప, అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.శనివారం మండల పరిధిలోని రొళ్ల,రత్నగిరి కాకి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన రాజ్యాంగం మన దేశానికి ఆత్మ.ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం న్యాయాన్ని అందించిన మహనీయుడు సామాజిక విప్లవకారుడిగా అంటరానితనం కులవివక్ష అనే చీకట్లను పారద్రోలి,కోట్లాది మంది అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు...ఈకార్యక్రమంలో వద్రహట్టి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి,నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల
వేసి నివాళులు అర్పించిన నాయకులు



రత్నగిరిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు


కాకిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు

# వైభవంగా శ్రీ మారెమ్మ దేవి ఊరేగింపు

**అమరాపురం, డిసెంబర్ 6:**
కర్ణాటక రాష్ట్రం నిడుగల్లులో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయం. శనివారం నిడుగల్లు క్షేత్రంలో శ్రీ మారమ్మ దేవికి పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తిని నిడుగల్లు క్షేత్రమునుండి అమరాపురం దక్షిణ గొల్ల హట్టి శ్రీ చిత్రలింగేశ్వర స్వామి దేవాలయానికి మేళ తాళాలతో ఊరేగింపుగా శ్రీ మారెమ్మ దేవిని మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు అమ్మవారి ఉత్సవ మూర్తిని తలపై మోసుకొని తీసుకొని వచ్చి రోడ్డు వెంబడి నీళ్లను పోసి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. శ్రీ చిత్రలింగేశ్వర స్వామి దేవాలయం చుట్టూశ్రీ మారమ్మ దేవి ని ప్రదక్షిణలు చేసి అమ్మవారిని కూర్చోబెట్టి ప్రధానార్చకులు దేవరాజు స్వామి, నరేష్ స్వామి, కాటప్ప స్వామి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , పూజారి రాజప్ప, సురేష్ యాదవ్, సిద్దేశ్వర, మాలింగప్ప, కాంతప్ప, కృష్ణమూర్తి, మల్లికార్జున, నరసింహ, మంజునాథ్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.


శ్రీ మారెమ్మ దేవి ఉత్సవమూర్తిని
ప్రధాన కార్యదర్శి నాగరాజు.


ఊరేగింపుగా తీసుకువస్తున్న మండల
శ్రీ మారెమ్మ దేవి ఉత్సవ మూర్తి


శ్రీ మారెమ్మ దేవి పూజల్లో పాల్గొన్న భక్తులు

# నాపేరు చెప్పగానే నాగ్ ఓకే అన్నారు





ఇటీవల వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆయన తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ పంచాక్షరి సినిమా సమయంలో కింగ్ అక్కినేని నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సముద్ర. పంచాక్షరి సినిమా డీలే అయ్యిందని వార్తలు వచ్చాయి.. కానీ అది నిజం కాదు. ఆ అమ్మాయి అనుష్క అరుంధతి చేశాక ఎవరికీ చేయలేదు, డేట్స్ ఇవ్వలేదు. చంద్రకి (నాగార్జున పర్సనల్ మేకప్‌మెన్) మాట ఇచ్చింది. చంద్రకు ఇండస్ట్రీలో చాలామంది దర్శకులతో పరిచయాలు ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ బ్యాచ్ మొత్తం పరిచయమే.. కృష్ణవంశీ, పూరీ ఇలా చాలామంది ఉన్నారు. అరేయ్ ఓరేయ్ అనుకునే బ్యాచ్ వీళ్లంతా. నేను నాగార్జున గారి డేట్స్ ట్రై చేసేవాడిని. నాగార్జున గారితో తిరిగేవాడిని, అప్పటికి చంద్రగారితో పరిచయం. ఏది ఉన్నా ఈయనతోనే కలిసేవాళ్లం. నేను డైరెక్టర్ అయ్యాక సినిమాలు చేస్తుండగా.. ఇప్పుడున్న వాళ్లు నా మాట వినరు, సముద్ర అయితే మంచోడు .. మాట వింటాడని నాగార్జున గారికి విషయం చెప్పాడు అని వి సముద్ర తెలిపారు. సముద్ర చాలా మంచోడు.. సముద్రని పెట్టుకోమని చంద్రకి నాగార్జున గారు చెప్పారు. అయితే సముద్రని ఒకసారి నన్ను కలవమను అని చెప్పారట. ఆ సమయంలో నాగార్జున.. కేడీ సినిమా షూటింగ్ గోవాలో జరుగుతోంది. ఇక్కడికి తీసుకొచ్చేయ్ సముద్రని అని నాగార్జున చెప్పడంతో నేను, చంద్ర కలిసి గోవాలో సెట్‌లో ఆయనను కలిశాం. అప్పుడు నాగార్జున ఒక్కటే అన్నారు.. శ్యాంప్రసాద్ రెడ్డి అరుంధతి తీశాడు.. ఆయన పెద్ద ప్రొడ్యూసర్. ఇక్కడుంది చంద్ర.. నా మేకప్‌మెన్ అంత ప్రొడ్యూసర్ కాదు. వీడి లైఫ్ జాగ్రత్త.. అంత బడ్జెట్ పెట్టించకుండా, ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తగా చేయ్.. ఏదైనా ఇబ్బంది ఉంటే నాతో చెప్పు అని ఈ ఒక్క మాటే చెప్పారు. కథ రెడీ అయ్యాక ఒకసారి చెప్పమని అన్నారు

## సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత


ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ - గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

## టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2





విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది. ఈ పరిణామాలతో బాలయ్య అభిమానుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.

## ఆంధ్ర కింగ్ కలెక్షన్ల జోరు




బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా%ొ% కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ొ% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## ధనుష్ వందకోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ొ% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా%ొ%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ొ%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ొ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.